ప్రజాశక్తి

శనివారం 13 జులై 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుండ్లకమ్మ గేట్ల

మరమ్మతు పనుల్లో జాప్యం వద్దు

ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-మద్దిపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ల మరమ్మతు పనులలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లవరంలో గల గుండ్లకమ్మ గేట్లు మరమ్మతు పనులను ఆమె పరిశీలించారు. ప్రస్తుత గేట్ల పరిస్థితి, ప్రాజెక్టులో నీటి నిలువ, నీటి సరఫరా వ్యవస్థపై అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న 12 గేట్ల పనుల వివరాలను సైట్ ఇంజనీర్లు ఆమెకు వివరించారు. ప్రస్తుతం గేట్లకు శాండ్ బ్లాస్టింగ్ చేస్తున్నట్లు కలెక్టర్‌కు వెల్లడించారు. కాగా ఈ పనులలో జాప్యం లేకుండా చూసుకోవాలని వారికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్ట్ కింద నీటి సరఫరా, భూసేకరణ అంశాలపై ఇరిగేషన్ ఎస్ఈ నాగమురళీమోహన్ కలెక్టర్‌కు వివరించారు. ఆగస్టు నెలాఖరుకు అన్ని గేట్లనూ పూర్తిస్థాయిలో అమర్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కుడికాలువ కింద 28 వేల ఎకరాలకు నీరు అందించేలా పూడికలు ▶ 2లో

వైసిపి జిల్లా అధ్యక్షుడిగా చెవిరెడ్డి.?

- ఆ పార్టీ అధినేత వైఎస్.జగన్ తాజా నిర్ణయం
- అధినేత నిర్ణయంపై భగ్గుమంటున్న సీనియర్ నేత బాలినేని
- అదే జరిగితే పార్టీకి రాజీనామానే అంటున్న మాజీ మంత్రి





ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో వైసిపి నాయకత్వం విషయంలో ఆ పార్టీ అధినేత వైఎస్.జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇక్కడ నేతల మధ్య గందరగోళానికి దారితీస్తున్నాయి. పార్టీలో కొత్త వివాదాలకు తావిస్తున్నాయి. నేతల మధ్య సమన్వయ లోపాన్ని పెంచుతున్నాయి. ఎన్నికలకు ముందు నుంచే వైసిపిలో ఉన్న నాయకత్వ సంక్షోభం ఎన్నికల తర్వాత కూడా కొనసాగుతోంది. జిల్లా నేతలను కించపరిచేలా అధినేత జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారనే అసంతృప్తి నేతల మధ్య ఉంది. తాజాగా వైసిపి జిల్లా అధ్యక్షుడిగా పార్లమెంటుకు పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిని పెట్టాలనే ఆలోచనలో వైఎస్.జగన్ ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని జిల్లా ముఖ్య నేతలకు తెలియజేశారు. దీంతో నేతల మధ్య గందరగోళం నెలకొంది. జిల్లాలో ఇంత మంది నాయకులుంటే ఎక్కడో చిత్తూరు జిల్లా నుంచి తెచ్చి ఇక్కడ అధ్యక్షుడిని పెట్టడం ఏమిటనే చర్చ మొదలైంది. ఈ నిర్ణయంపై ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి భగ్గుమంటున్నారు. ఎన్నికల్లోనే ఆయన్ను ఎంపీ అభ్యర్థిగా పెట్టడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన బాలినేని ఇప్పుడు ఏకంగా పార్టీ అధ్యక్షుడిగా పెట్టడం ఏమిటనే కోణంలో ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆయన వల్లే ఎన్నికల్లో నష్టపోయామనే భావనలో ఉన్న బాలినేని అధినేత జగన్ నిర్ణయాల పట్ల కూడా అసంతృప్తిగానే ఉన్నారు. జిల్లా నేతలతో చర్చించి ఏదైనా నిర్ణయాలు తీసుకోకుండా ఏకపక్షంగా ఎక్కడో పొరుగు జిల్లాల నేతలను ఇక్కడకు తెచ్చి అధ్యక్షుడిగా పెడితే తాము ఏముఖం పెట్టుకుని తిరగాలనే భావనలో జిల్లా వైసిపి ముఖ్యనేతలున్నారు. దీనిపై పార్టీలో ఇప్పటికే తీవ్ర చర్చ మొదలైంది. ఇదే జరిగితే తాను పార్టీకి రాజీనామా చేస్తానని బాలినేని తన సన్నిహితుల వద్ద చెప్పినట్లు సమాచారం. పార్టీ అధ్యక్షుడు జగన్ తాను తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ముందుకు పోతారా? లేక జిల్లా నేతల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తారా? అన్నదీ చూడాలి. గతంలో అంటే 2014లో వైసిపి ఓడిపోయాక జిల్లాలో పార్టీ పరిస్థితి ఆందోళనగా మారింది. పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు తెలుగుదేశంలో చేరాక వైసిపి ఉంటుందా? లేదా? అనే చర్చ కూడా సాగింది. కొద్దిరోజుల తర్వాత సీనియర్‌నేతగా ఉన్న బాలినేని జిల్లా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. పార్టీని మళ్లీ బలోపేతం చేశారు. ఎన్నికల నాటికి వైసిపి పుంజుకుంది. ఉమ్మడి ప్రకాశంలో 8 స్థానాలు వైసిపి గెలుచుకుంది. ఇప్పుడు ఎన్నికల్లో పార్టీ మరింతగా దెబ్బతింది. ఉమ్మడి ప్రకాశంలో 10 స్థానాలు తెలుగుదేశం గెలుచుకుంది. కేవలం రెండు స్థానాల్లోనే ▶ 2లో

మొబైల్ దొంగలు దొరికారు..

- చోరీలకు పాల్పడుతున్న నిందితులు అరెస్టు
- రూ.50 లక్షల విలువైన 361 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మొబైల్ ఫోన్లను దొంగిలిస్తున్న దొంగలు దొరికారు. చోరీలను ఛేదించేందుకు ఏర్పాటు చేసిన 8 ప్రత్యేక బృందాలు వారం రోజుల వ్యవధిలో రూ.50,54,000 విలువైన మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేయటంతో పాటు మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసిన ఐదు షాపుల యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందుకు సంబంధించి ఒంగోలు వన్‌టౌన్, ఒంగోలు టుటౌన్, చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయన్నారు. చోరీ కేసుల దర్యాప్తుకు నియమించిన 8 బృందాలు 361 దొంగిలించబడిన/ పోగొట్టుకున్న మొబైల్‌లను గుర్తించారన్నారు. సుమారు రూ.50,54,000 విలువ కలిగిన వివిధ కంపెనీ లకు చెందిన 361 మొబైల్ ఫోన్లు (359 ఆండ్రాయిడ్ ఫోన్స్, 2 ఆపిల్ ఫోన్స్) గుర్తించి వాటిని సంబంధిత బాధితులకు అందజేశామన్నారు. మొబైల్ కొనుగోలు చేసిన ఒంగోలు మస్తాన్‌దర్గా రాందేవ్ మొబైల్ షాపుకి చెందిన రామలాల్, మద్దిపాడు మండలం వెల్లంపల్లికి చెందిన నిందితుడు కట్టా వెంగయ్య, చీమకుర్తికి చెందిన భీమనాథం రమేష్‌రెడ్డిని అరెస్టు చేశామన్నారు. ఒంగోలు నగరం పులి వెంకటరెడ్డి కాలనీకి చెందిన అల్లాడి సుధాకర్, అద్దంకి మండలం విప్పర్లవారి పాలెం ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లోని అన్నపూర్ణ మొబైల్స్, స్వప్న మొబైల్, మద్దిపాడు, ఒంగోలు ట్రంక్ రోడ్డులోని మారుతీ మొబైల్స్‌పై కేసులు నమోదు చేశామన్నారు.

సిఈఐఆర్ పోర్టల్‌ను తెలుసుకోవాలి

ప్రజలు సిఈఐఆర్ పోర్టల్‌ను తెలుసుకోవాలని, మొబైల్ పోయిన వెంటనే ఫిర్యాదను పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా ఎస్పి సూచించారు. ఫిర్యాదు నమోదైన 24 గంటలలోపు మొబైల్ బ్లాక్ చేస్తామని, దొంగతనం చేసిన వ్యక్తి లేదా రెండవ వ్యక్తి పోయిన మొబైల్‌కి సిమ్ ఇన్సర్ట్ చేసిన వెంటనే వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు అలర్ట్ వస్తుందన్నారు. ఈ ప్రక్రియ తెలియకుంటే, వారి మొబైల్ పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. పోగొట్టుకున్న మొబైల్, నిందితులను గుర్తించడంలో పోలీసులకు సహాయంగా ఉంటుందన్నారు.

గుర్తుతెలియని వ్యక్తుల నుంచి కొనవద్దు

తెలియని వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్‌లను కొనుగోలు ▶ 2లో

పోరాటాలతోనే హక్కుల సాధన

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి

3లో ▶



తీరంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సిద్ధమైన గజ ఈతగాళ్లు, పోలీసులు

బాపట్ల జిల్లాలో

అన్ని బీచ్‌లలోకి అనుమతి

సూర్యలంకతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో నిషేధం ఎత్తివేత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలయిన సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర బీచ్‌లలో పర్యాటకుల రక్షణ కోసం తాత్కాలిక సముద్ర స్నానాలపై నిషేధం విధించిన పోలీసు అధికారులు అనంతరం శుక్రవారం నుంచి బీచ్‌లకు వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇచ్చారు. గత నెలలో రామాపురం బీచ్‌లో సముద్రస్నానాలకు వచ్చిన యువకులు వరుసగా మరణించిన నేపథ్యంలో గత నెల 24 నుంచి సముద్రతీరానికి పర్యాటకుల రాకపై పోలీసులు నిషేధం పెట్టారు. పర్యాటకుల రక్షణ కోసం తీరంలో ఉన్న రీసార్టుల యాజమాన్యాలతో చీరాల శాసనసభ్యులు ఎంఎం.కొండయ్య, పోలీసు అధికారులతో కలసి చర్చించారు. ఈ మేరకు చీరాల ప్రాంత రీసార్టుల యాజమాన్యాల వారు ముందుకు వచ్చి పర్యాటకుల రక్షణ కోసం కొంతనిధిని ఏర్పాటు చేశారు. చీరాల వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకు సముద్రస్నానాల కోసం ఏడు ప్రాంతాలను ఎంపిక చేశారు. పర్యాటకుల రక్షణ కోసం 15 మంది గజ ఈతగాళ్లను నియమించారు. లైఫ్ జాకెట్లు, హెచ్చరిక మైకులను ▶ 2లో

అన్ని బీచ్‌లలోకి అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

సమకూర్చారు. ఈ మేరకు జిల్లాలోని సూర్యలంకతో పాటు వాడరేవు, రామాపురం, కఠారివారిపాలెం, పొట్టిసుబ్బయ్య పాలెం తీరాల్లో ఏడు ప్రాంతాలను సముద్రస్నానాల కోసం ఎంపిక చేశారు. గజ ఈతగాళ్ల వేతనాలను రీసార్టుల యాజమాన్యాల వారు భరించనున్నారు. బాపట్ల సమీపంలోని సూర్యలంక తీరానికి రెండు రోజుల క్రితం సముద్రస్నానాలకు అనుమతి ఇవ్వగా చీరాల ప్రాంత బీచ్‌లకు నేటి నుంచి అనుమతి ఇచ్చారు.

యాత్రికుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నాం : ఎస్‌పి

సముద్రతీర ప్రాంతాలకు వచ్చే యాత్రికుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం, వాడరేవు సముద్ర తీరాలకు యాత్రికులను అనుమతించిన నేపథ్యంలో శుక్రవారం ఎస్పీ యాత్రికులకు పలు సూచనలు చేశారు. బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం, వాడరేవు సముద్ర తీరాలకు ఎక్కువ సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. గత నెలలో చోటుచేసుకున్న వరుస ప్రమాదాలలో యాత్రికులు మత్యువాత పడటంతో తగిన భద్రతాపరమైన చర్యలు తీసుకోవడానికి తాత్కాలికంగా యాత్రికులను అనుమతించలేదన్నారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ నిర్వాహకులతో కమిటీ ఏర్పాటు చేసి వారి సహకారంతో యాత్రికులు సముద్రంలో మునిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను నియమించినట్లు తెలిపారు. గజ ఈతగాళ్లకు రక్షణగా లైఫ్ బాయ్, లైఫ్ జాకెట్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. సివిల్, మెరైన్ పోలీస్‌లతో సముద్ర తీరం వెంబడి గస్తీ ఏర్పాటు చేశామన్నారు. పోలీసుల సూచనలు, హెచ్చరికలు యాత్రికుల రక్షణ, భద్రత కోసమేనని గ్రహించాలన్నారు. యువకులు, విద్యార్థులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు కనుక సముద్ర స్నానాలు ఆచరించడానికి వచ్చే యువకులపై నిఘా ఉంచుతామన్నారు.

మెడికల్ కళాశాల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ సమీపంలోని రాయవరం వద్ద నిర్మాణంలోనున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల పురోగతిపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం సమీక్షించారు. ఎమ్మెల్యే కందుల నివాస గృహంలో ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే వచ్చే సెప్టెంబర్ నుంచి కళాశాల ప్రారంభించేందుకు ఎమైనా అడ్డంకులు ఉన్నాయా అని ఆరా తీశారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి, ప్రస్తుత ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కళాశాల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిసింది. సమీక్షలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-దర్శి : నాగార్జున యూనివర్సిటీ ఫోర్త్ సెమ్ పరీక్షా ఫలితాల్లో దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రతిభ చూపారు. బికాం కంప్యూటర్ అప్లికేషన్ కోర్సు విభాగంగా మొత్తం 28 మంది విద్యార్థులకు గాను 25 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఎ విభాగంలో 10 మందికి గానూ 10 మంది ఉత్తీర్ణత సాధించారు. వక్ష శాస్త్రంలోకే సమత 75 మార్కులకు గాను 75 మార్కులు సాధించింది. మొత్తం 59 మందికి గాను 41 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎన్‌వి.రమణ, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు.

మొబైల్ దొంగలు దొరికారు..

(మొదటిపేజీ తరువాయి)

చేయకూడదని జిల్లా ఎస్‌పి సూచించారు. ఎవరైనా మొబైల్‌లను ప్రస్తుత మార్కెట్ ధరకు భారీ తగ్గింపుతో విక్రయిస్తున్నట్లు గుర్తించినప్పుడు పోలీసులకు తెలియజేయాలన్నారు. అది దొంగిలించబడిన మొబైల్ కావచ్చుని, ఎవరైతే దానిని కొనుగోలు చేస్తారో వారు బాధ్యత/రిసీవర్‌గా చిక్కుకునే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో ఏఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఎస్‌పి (క్రైమ్) ఎస్‌వి శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్‌పి కిషోర్ బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ అలీ సాహెబ్, ఒంగోలు టు టౌన్ సిఐ జగదీష్, ఒంగోలు తాలూకా సిఐ ఖాజావలి, మార్కాపురం ఇన్‌చార్జి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిబి సంధ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE:: KRISHNA :: MACHILIPATNAM

M.V.O.P. NO. 04/2023

Between:-

Katuri Lakshmi & 3 others:: PETITIONERS.

AND

1. D.B.S.Shankar, (Driver of lorry)
2. Patluri Lakshman Babu (Owner of lorry)
3. Tata AIG General Insurance Co. Ltd., rep., by it's Manager, Branch office, Vijayawada. (Insurer) :: RESPONDENTS

To:

R2) Patluri Lakshman Babu, S/o. Kumar Swamy, Hindu, aged about 40 years, Owner of lorry bearing Reg. No. AP.39.W.2644, R/o.D.No.13-57, Sanjeeva nagar, Addanki village and mandal, Bapatla district, J.C.J.C. Bapatla, Andhra Pradesh-523 201.

పై నెంబరు గల MVOP నందు మీకు నోటీసు నిమిత్తం ది: 20.08.2024 వ తేదీకి వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల పరోక్షముగా, మీకు వ్యతిరేకముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : 20.08.2024.

ఇట్లు

జి.వి.రమణ

మచిలీపట్నం, **పిటీషనర్స్ తరఫున న్యాయవాది,**

తేది:11.07.2024 సెల్ నెం. **9393778888.**

CHANGE OF NAME

I Ex no.**15155779H**, Rank **HAV**, Name **VENKATESWARLU CHEGIREDDY,** residing at Dno.2-89, RAMALAYAM VEEDI, village PITIKAYAGULLA, Post PITIKAYAGULLA, Mandal BESTAVARI PETA, DISTRICT PRAKASAM, state ANDHRA PRADESH, PIN CODE-523346, INDIA.That I have changed my son name from **" ABHIVARSH REDDY"** to **" CHEGIREDDY ABHIVARSH REDDY "** due to veriation of name in the civil documents such as my son aadhaar card and date of birth is **23-02-2007** vide affidavit dated10-07-2024.

మహారాజశ్రీ ఒంగోలు 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి నెం. 96/2020

దూదిపల్లి వెంకట పూర్ణచంద్రరావు .. పిటిషనర్లు

వర్సెస్

ఆర్.సుధ వగైరా ... రెస్పాండెంట్లు

To

R1)ఆర్ సుధ S/o వెంకటరామయ్య,
లారీ డ్రైవర్,వెంకటేశ్వర నగర్,
1వ లైన్,లాయర్ పేట,ఒంగోలు

మీకు పై నెంబర్‌న ఎన్ని పర్యాయములు పిటిషనర్లు కోర్టు వారి ఉత్తర్వులు మేరకు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ నోటీసు జారీ చేయించులాగు ది 08-08-2024 తెదీకి వాయిదా వేసినారు కావున పైతేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు **ఇట్లు**

కొమ్మనబోయిన పిచ్చయ్య

అడ్వకేట్

గోల్డెన్ టవర్స్,ఒంగోలు

ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో : ఒంగోలు

MVOP 119/2020

పల్లె ప్రశాంత్ తండ్రి ఆశీర్వాదం ...పిటీషనరు

మరియు

జి. వెంకటేశ్వర్లు మరియు ఇద్దరు ...రెస్పాండెంట్స్

To.

(R1) వెంకటేశ్వర్లు, S/o. విరూపాక్షయ్య, వయస్సు 32 సం॥, AP 27TU 4869, టిప్పర్ డ్రయివరు, C/o. జె. మల్లేశ్వరరావు, Door No. 9-8, చిన్నరావిపాడు (గ్రామం), చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై MVOP నం 119/20 లో మీరు 1వ ప్రతివాది అయి ఉన్నారు. మీకు ఎన్నిపర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక తిప్పిపంపుచున్నారు. కావున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయడమైనది. కోర్టు వారు వాయిదా తేది: 19/7/2024 వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10-30 ని॥లకు పై కోర్టులో మీరు గాని మీరు గాని మీ తరపు వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది.

వాయిదా తేది: 19-07-2024

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు

తోట రాగసుధారాణి

పిటీషనరు తరపు అడ్వకేట్, ఒంగోలు

వైసిపి జిల్లా అధ్యక్షుడిగా చెవిరెడ్డి.?

(మొదటిపేజీ తరువాయి)

వైసిపి అభ్యర్థులు స్వల్ప మెజార్టీలో గెలిచారు. ఎన్నికల ఫలితాలు వైసిపి నేతలను తీవ్రంగా కలవరపాటుకు గురిచేశాయి. సీనియర్ నేతలు, మంత్రులుగా చేసిన నేతలూ అందరూ ఓడిపోయారు. ఎవరూ నియోజకవర్గాల్లో కనిపించడం లేదు. ఈ తరుణంలో మళ్లీ సీనియర్ నేత బాలినేనికే పగ్గాలు అప్పగించాలనే చర్చ పార్టీ శ్రేణుల్లో ఉంది. అందుకు భిన్నంగా అధినేత జగన్ చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఇక్కడ అధ్యక్షుడిగా పెట్టాలనే ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోయాక ఆయన జిల్లావైపు కూడా కన్నెత్తి చూడలేదంటున్నారు. చెవిరెడ్డి కూడా ఇక్కడ బలవంతపు పోటీగానే భావించారు. అధినేత జగన్ బదిలీల ప్రక్రియలో భాగంగానే ఆయన్ను ఇక్కడ నుంచి బరిలోకి దింపారు. ఎన్నికల సమయంలోనే ఆయన పశ్చిమప్రాంతానికే పరిమితమయ్యారు. పొదిలిలో ఆఫీసు పెట్టుకుని ఎన్నికల కార్యకలాపాలు నడిపారు. అప్పుడప్పుడూ వచ్చిపోయారు. ఏదేమైనా ఎన్నికల్లో ఆయన కూడా ఓడిపోయారు. మండలాల్లో విందు భోజనాలతో కొత్త తరహాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏదేమైనా అందరూ ఓటమిని చవిచూశారు. అయితే అధిష్టానానికి నమ్మిన బంటుగా చెవిరెడ్డిని ఇక్కడ పోటీలో పెట్టారు. ఇప్పుడూ అదే భావనలోనే జగన్ తిరిగి ఇక్కడ పార్టీ అధ్యక్షుడిగా పెట్టాలనే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. అంటే జిల్లాలో ఉన్న నేతలపై నమ్మకం లేదా? విధేయులుగా కనిపించలేదా? నాయకత్వ సామర్థ్యం లేకనా? వీరిపై విశ్వాసం లేకనా? అనేదీ ఇప్పుడు చర్చగా మారింది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఉన్నారు. ఆయన కూడా పార్టీకి విశ్వాసపాత్రుడిగానే ఉన్నారు. ఎన్నికల్లో మార్కాపురం టిక్కెట్టు కోసం ప్రయత్నాలు చేశారు. ఆఖరు నిమిషంలో ఆయనకు టిక్కెట్టు ఇవ్వలేదు. పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారం చేశారు. ఇప్పుడు ఆయన్ను మార్చేందుకు అధినేత నిర్ణయం తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఈ పరిణామాలపై బాలినేనిని 'ప్రజాశక్తి' వివరణ అడగ్గా.. జిల్లా అధ్యక్షుడిగా బయట వారిని పెట్టాలనే ఆలోచనలో తమ పార్టీ అధినేత జగన్ ఉన్నారని, ఇది సరైంది కాదనే అభిప్రాయంలో ఉన్నామన్నారు. గతంలో చేసిన కొన్ని తప్పిదాల వల్ల ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోయామన్నారు. తమ అభిప్రాయాలకు విలువ లేనప్పుడు ఆ పార్టీలో ఉండాలా? లేదా? అనే దానిపైనా ఆలోచిస్తామని వెల్లడించారు. అదే జరిగితే పార్టీకి రాజీనామా చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు కూడా పరోక్షంగా వెల్లడించారు.

గుండ్లకమ్మ గేట్లమరమ్మతు పనుల్లో జాప్యం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

తీసి, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. ఎడమ కాలువ కింద భూ సేకరణకు సమస్యలు తలెత్తడంతో వర్క్ ఆర్డర్‌ను ప్రభుత్వం రద్దు చేసిందని వివరించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్.డి.ఓ. జి.వి.సుబ్బారెడ్డి, తహశీల్దార్ అనురాధ, ఇరిగేషన్ డి.ఈ.ఈ. కె. నాగరాజు, ఏ.ఈ.ఈ. వై.రామాంజనేయులు, ఇతర అధికారులు ఉన్నారు.

CHANGE OF NAME

I Ex no.**15155779H**, Rank **HAV**, Name **VENKATESWARLU CHEGIREDDY,** residing at Dno.2-89, RAMALAYAM VEEDI, village PITIKAYAGULLA, Post PITIKAYAGULLA, Mandal BESTAVARI PETA, DISTRICT PRAKASAM, state ANDHRA PRADESH, PIN CODE-523346, INDIA.That I have changed my wife name from **" VENKATA LAKSHMI"** to **" CHEGIREDDY VENKATALAKSHMI "** due to veriation of name in the civil documents such as my wife aadhaar card and date of birth is **05-02-1987**vide affidavit dated10-07-2024.

ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. NO: 118/2008

BETWEEN:

1.పల్లపు అనంతలక్ష్మి & 2 others...... వాదులు

And

1.పల్లపు కృష్ణమూర్తి & 7 others...... ప్రతివాదులు

To

పల్లపు లక్ష్మీనారాయణ (7వ ప్రతివాది)
S/o లేటు వెంకటేశ్వర్లు, సంపత్ నగర్,
మార్టూరు (V&Md), బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతర ములు ఉన్న యెడల తేది 13-08-2024 దిన ఉదయం గం.10.30 టలకు మీరు గాని, మీ తరపు వకీలు గానీ హాజరై తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 13-08-2024

అద్దంకి

తేది : 12-07-2024 **ఇట్లు**

అడుసుమల్లి నాగార్జునరావు

వాది తరపు న్యాయవాది

మహారాజశ్రీ ఒంగోలు 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి నెం. 95/2020

దూదిపల్లి వెంకట పూర్ణచంద్రరావు .. పిటిషనర్లు

వర్సెస్

ఆర్.సుధ వగైరా ... రెస్పాండెంట్లు

To

R1) ఆర్ సుధ S/o వెంకటరామయ్య,
లారీ డ్రైవర్, వెంకటేశ్వర నగర్,
1వ లైన్,లాయర్ పేట, ఒంగోలు.

మీకు పై నెంబర్‌న ఎన్ని పర్యాయములు పిటిషనర్లు కోర్టు వారి ఉత్తర్వులు మేరకు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ నోటీసు జారీ చేయించులాగు ది:08-08-2024 తెదీకి వాయిదా వేసినారు కావున పైతేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడ మైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు **ఇట్లు**

కొమ్మనబోయిన పిచ్చయ్య

అడ్వకేట్

గోల్డెన్ టవర్స్,ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు - ఒంగోలు

I.A. 1636/2022 O.S. 128/2021

యోగి చంద్రకళ ...పిటిషనరు

Vs

బొమ్మిశెట్టి నరేష్ బాబు ...రెస్పాండెంటు

To.

బొమ్మిశెట్టి నరేష్ బాబు, S/o. రామ మోహన్ రావు, జూనియర్ అసిస్టెంటు, Z.P. హైస్కూలు, ఉప్పుగుండూరు, N.G. Padu (M), ప్రకాశం జిల్లా, ప్రస్తుతం రిసైడింగ్, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై నెంబరు కేసులో వాది మీ ఇంటిపేరును మార్చవలెనని కోరుచూ పిటిషను దాఖలు చేయగా మీకు ఎన్నిపర్యాయములు నోటీసు పంపిననూ జారీ కానందున పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు.

కావున మీరు వాయిదా తేది: 7-8-2024 ఉదయం 10-00 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేని ఎడల మీ పరోక్షమున పిటిషను తీర్మానించబడును.

ఒంగోలు చావలి రమేష్ బాబు, **M.Sc, B.L.**

తేది: 9-7-2024 **పిటిషనరు తరుపు న్యాయవాది**

సంతపేట, ఒంగోలు

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామంలోని డి.టి. కాలనీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఒంగోలు ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, అట్టలు, పలకలు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు తులసికుమారి, పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ ఫౌండర్ ఎం.నరసింహారావు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.సూర్యకుమారి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అడపాల అయ్యప్ప, సెక్రటరీ సోమయ్య, వెంకటరావు, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎం.రామకష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు సుజాత, చార్లెస్ బాబు, కొండయ్య, రాము, వరలక్ష్మి శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేత

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని బోడ్డువానిపల్లి ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ కామూరి అమూల్య స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, సూరవారిపల్లి సర్పంచ్ కాశమ్మ, మాజీ సర్పంచ్ బాలిరెడ్డి, యంఇఒ వెంకటరత్నం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేలురకం పశుగ్రాసం వాడాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

మేలు రకం పశుగ్రాసం వాడడం వలన పాల దిగుబడితో పాటు, పశువులు ఆరోగ్యంగా పెరుగుతాయని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు రమేష్ బాబు సూచించారు. మండలంలోని కెవిపాలెంలో పశుగ్రాస వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ లావణ్య, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ మనురూఫ్, రైతులు కొల్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్టీయు సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఎస్టీయూ పుల్లల చెరువు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల ఎస్టీయూ అధ్యక్షుడు ఎం పూర్ణయ్య మాట్లాడుతూ విద్యా వ్యవస్థకే ప్రమాదమైన జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ ఎం. లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ దేశా నాయక్, ఆర్థిక కమిటీ సభ్యుడు సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర మరియు ఉదయ్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న పెద్దారవీడు మండలం హనుమాన్ జంక్షన్ (కుంట) గ్రామానికి చెందిన కుంబగిరి శారద అనే మహిళకు బొందిలి కిశోర్ సింగ్ అనే యువకుడు రక్తదానం చేశారు. ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ చొరవతో రక్తదానం చేయడంతో మహిళ కుటుంబ సభ్యులు, బంధువులు దాతను అభినందించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నంద్యాల జిల్లాలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ముగ్గురు నిందితులను వెంటనే శిక్షించాలని బీసీ సంక్షేమ సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని ఆర్అండ్‌బి బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులకు ఉరిశిక్ష వేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యడవల్లి రామయ్య, నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బట్టపర్తుల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య, వాల్మీకి సంఘం అధ్యక్షుడు మండ్ల మల్లీ పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఉపాధ్యాయుల హక్కులు సాధించుకున్నామంటే... అది పోరాటాలతోనే సాధ్యమైనట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మార్కాపురం ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ యుటిఎఫ్ ఉద్యమంలో విశిష్ట సేవలు అందించిన ఎం.ప్రేమమ్మ, ఆర్.ఎం.ఝాన్సీపాల్, జె.హైమావతిల ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం రాత్రి జరిగింది. ముఖ్య అతిథిగా మీగడ వెంకటేశ్వరరెడ్డి పాల్గొని మాట్లాడారు. మార్కాపురం ప్రాంతంలో మహిళా ఉద్యమాన్ని నడిపిన ఘనత ఈ ముగ్గురికీ దక్కుతుందన్నారు. ఉపాధ్యాయులు పొందుతున్న రాయితీలు, హక్కులు యుటిఎఫ్ రాజీలేని పోరాటాలతో సాధించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం విద్యా రంగాన్ని సంస్కరణల పేరుతో నిర్వీర్యం చేసిందన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్ము శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేద్దామని చెప్పారు. పదవీ విరమణ చేసిన మహిళా ఉపాధ్యాయురాళ్లను యుటిఎఫ్ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ రవి, సహాధ్యక్షులు అబ్దుల్ హై, కోశాధికారి చిన్న స్వామి, జిల్లా కార్యదర్శులు నరసింహారావు, బాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు బి శ్రీరాములు, జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, గోపాలుని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రవీణ్, ఎం. సుధాకర్ సత్యనారాయణ, మహంతా నాయక్ పాల్గొన్నారు.

పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-కొండపి

కౌలు ద్వారా పంటసాగు చేసే రైతులకు సిసిఆర్ కార్డులు (పంట సాగు హక్కు పత్రాలు)పై గ్రామ రెవిన్యూ అధికారులు మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కిరణ్‌కుమర్, మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, యంపిడిఒ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: కౌలు రైతులు అందరికీ కార్డులు అందేలా చూడాలని వెలిగండ్ల తహసీల్దార్ డానియల్ సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఓ, విఏఏలకు కౌలు కార్డులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకున్న మూడు రోజుల్లో రైతులకు కార్డు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రంగా కృష్ణ, వీఆర్వోలు, విఏఏలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్ద దోర్నాల మండలంలోని చిన్నగుడిపాడు, దోర్నాల గ్రామాలలో పంట సాగు హక్కు పత్రాలపై శుక్రవారం రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ కౌలు రైతులందరూ తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలు పొంది ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు పొందాలని తెలిపారు.

బియ్యం, కందిపప్పు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

బియ్యం, కందిపప్పు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు శుక్రవారం ప్రారంభించారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఐదు సెంటర్లలోని రైతు బజారులలో, రైస్ మిల్లుల వద్ద టిడిపి నాయకులు, కమీషనర్ ఈశ్వరరాజు, తహసిల్దార్ సురేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు కాట్రగడ్డ రమణయ్య, మన్నం ప్రసాదు, గొల్లపూడి సుబ్బారావు, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటిరాం బాబు, రావిపాటి శ్రీను, ఉన్నం సుబ్బారావు ,ఏ శేషారావు, నాగరాజు, డిటి కృష్ణమోహన్, ఎఫ్ఐ శ్రీను, ఆర్ఐ శివరామిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ సోమ్లా నాయక్

పాలంక తిరుణాళ్లకు ఆంక్షలు ఎత్తేయాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని పాలంకేశ్వరుని స్వామి తిరుణాళ్ల నేపథ్యంలో అటవీ శాఖాధికారులు విధించిన ఆంక్షలను ఎత్తేయాలని కోరుతూ చెంచు సంఘ నాయకులు కోరారు. శుక్రవారం చెంచు సంఘం నాయకులు, అటవీశాఖ అధికారులు తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోమ్లా నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నల్లమల గిరిజన చెంచు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు చెవుల అంజయ్య మాట్లాడుతూ కొత్తగా ప్రవేశ పెట్టిన అంక్షలు ఎత్తివేయలని కోరారు. ఈ మేరకు తీర్మానం చేసి మార్కాపురం డిఎఫ్‌వో విఘ్నేష్ అపావుకు పంపించాలని ఇరువర్గాలు కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సిఐ రాములు నాయక్, ఎఫ్‌బివో చైతన్య, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బోడా చెన్న వీరయ్య, నిమ్మల ఈదన్న, పూజారి మల్లికార్జున, నటుకుల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'ను పర్యాటక ప్రదేశాల జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పర్యాటకాభివృద్ధికి రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యా చరణ ప్రణాళికలో భాగంగా ప్రకాశం జిల్లాని పర్యాటక ప్రదేశాల జాబితాలో చేర్చాలని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌కు వినతిపత్రం అందజేశారు. 100 రోజుల్లో రూ.100 కోట్లతో ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకొస్తామని పర్యాటక శాఖ ప్రకటించిందని, జిల్లాలో ఒక్క ప్రాజెక్టు లేకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లాలో చాలా పర్యాటక స్థలాలు ఉన్నాయని, వాటిలో ప్రకాశం పంతులు జన్మస్థలం వినోదరాయుడు పాలెం, మాలకొండ, త్రిపురాంతకం, సింగరాయకొండ, వల్లూరమ్మ గుడి, జమ్ములపాలెం, మల్లవరం డ్యామ్, రాళ్ళపాడు ప్రాజెక్టు, భైరవకోన, రామతీర్థం ప్రాజెక్టు, మార్కాపురం, చీమకుర్తి, రామాయపట్నం బీచ్, కొత్తపట్నం బీచ్, పాకల బీచ్, రామపురం బీచ్, మోటుపల్లి బీచ్ వంటి ప్రదేశాల అభివృద్ధితో జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

వసతి గృహం అభివృద్ధికి కృషి

టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహం అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన వసతి గృహాన్ని తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే వసతి గృహ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ బాలికలు వచ్చి సీటు అడిగితే మంజూరు చేయాలని తెలిపారు. అవసరమైతే సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సీట్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో అరుణ, వసతి గృహ సంక్షేమాధికారిణి షేక్ యాసిన్, టిడిపి మండల కన్వీనర్‌ల చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, మెడబలిమి అచ్యుతరావు, బివి సుబ్బారావు, చిట్టేల వెంగళరెడ్డి, కందుల నారాయణరెడ్డి, షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి -పామూరు

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రావిగుంటపల్లి, భూమిరెడ్డిపల్లి మధ్యన హైవే రోడ్డుపై శుక్రవారం జరిగింది. కనిగిరి మండలం జమ్మలమడుగు గ్రామానికి చెందిన రేగలగడ్డ చిన్న నరసింహులు బైక్‌పై వస్తుండగా రావిగుంటపల్లి భూమిరెడ్డిపల్లి గ్రామాల మధ్య హైవే రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ సైదుబాబు, ఏఎస్ఐ మున్నా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



మృతి చెందిన బాలచంద్

బస్సును ఢీకొన్న బైక్

యువకుడు మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

అకస్మాత్తుగా బస్సు వేగం తగ్గించడంతో వెనుక నుండి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బస్సును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఏడుగుండ్లలపాడు జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన పూనూరు బాలచంద్ (24) ఒంగోలులోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఏడుగుండ్లపాడు వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా వేగాన్ని తగ్గించడంతో వెనక వైపు నుంచి బలంగా ఢీకొనడంతో తల రోడ్డుకు తగిలి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని స్థానిక ఎస్సై వి.మహేష్ పరిశీలించారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.మహేష్ తెలిపారు.

కారు ఢీకొని మహిళ దుర్మరణం

భర్తకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

రోడ్డు దాటుతున్న దంపతులను కారు ఢీకొట్టడంతో మహిళ మతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని మద్దిపాడు కోష్టాలు సెంటర్ వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒంగోలు సత్యనారాయణపురంకు చెందిన షేక్ నజీమున్ (52) , హలేషా దంపతులు ఇద్దరు పెద్దకొత్తపల్లిలోని దర్గా వద్ద జరిగే పూజలకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో ఒంగోలు వెళ్లేందుకు మద్దిపాడు కోష్టాలు సెంటర్ వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో ఒంగోలు నుంచి ఏలూరు వైపు వెళుతున్న కారు అతివేగంగా బైకును ఢీకొట్టడంతో నజీమున్ అక్కడికక్కడే మృతి చెందగా హలేషా తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనా స్థలాన్ని ఎస్సై మహేష్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదుపు తప్పి అంబులెన్స్ బోల్తా

ప్రజాశక్తి-శింగరాయకొండ

ముందు వెళ్తున్న లారీ, బైకును తప్పించబోయే క్రమంలో అంబులెన్స్ అదుపు తప్పి కాలువలో బోల్తా కొట్టింది. ఆ సమయంలో అంబులెన్స్‌లో రోగులు లేక పోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన శింగరాయకొండ సమీపంలోని పెరల్ డిస్లరీ సమీపంలోని ఆబోతు కాలువలో శుక్రవారం చోటు చేసుకుంది. క్రేన్ సహాయంతో అంబులెన్స్‌ను బయటకు తీశారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గుర్తు తెలియని వ్యక్తులు వృద్ధురాలి మెడలోని బంగారు చైనును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటన శింగరాయకొండలో శుక్రవారం చోటుచేసుకుంది. బింగినపల్లికి చెందిన కేశవరపు రమణమ్మ శింగరాయకొండలోని వడ్డెపాలెంలో ఉంటున్న తన స్నేహితురాలి ఇంటికి వెళ్ళింది. అనంతరం ఇద్దరు కలిసి బజారుకు వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు బైకుపై వచ్చి రవణమ్మ మెడలో ఉన్న మూడు సవర్ల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. బాధితురాలు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

చినమట్లవరంలో ఆటో స్టాండ్ ప్రారంభం

- రవాణా కార్మికుల ఉపాధిని దెబ్బతీసే చట్టాలు రద్దు చేయాలి - సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - నగరం

మండలంలోని చిన్నమట్లపూడి గ్రామంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ స్టాండ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం భద్రత కల్పించాలని కోరారు. చిన్నమట్లపూడి గ్రామంలో చెరుకుపల్లి, నగరం తదితర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ జీవనం గడుపుతున్న ఆటో కార్మికులు సిఐటియు అనుబంధ యూనియన్‌గా నూతన కమిటీ ఏర్పడి ఆటోస్టాండ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. సిఐటియు జండా ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు ఐక్యంగా ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన న్యాయ చట్టాల ద్వారా రవాణా రంగంలో ఆటో, ఇతర డ్రైవర్లు అందరికీ ప్రమాదభరితమైన శిక్షలు, భరించలేని పెనాల్టీలు నిర్ణయించారని అన్నారు. ఇలాంటి చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ప్రభుత్వం కూడా ఆటో కార్మికులు ఆటోలు కొనుగోలు చేసుకోవటానికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. లేకుంటే అధిక వడ్డీలకు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దగ్గర అప్పులు తీర్చలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యాంకుల ద్వారా ప్రభుత్వాలు రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కేసర్ బాబు, కె శరత్, చిన్నమట్లపూడి ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ రెహమ్మన్ వల్లి, కార్యదర్శి షేక్ జానీభాష, నాయకులు దాసు, గోపీ, జాకబ్ పాల్గొన్నారు.


ఆటో స్టాండ్ ప్రారంభిస్తున్న సిఐటియు అధ్యక్షులు మణిలాల్

కౌలురైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

అప్పుల పాలై బలవన్మరణం చెందిన మండలంలోని నూతలపాడుకు చెందిన యువ బీసీ రైతు (రజక) బాడుగర నాగరాజు కుటుంబాన్ని కౌలు రైతు సంఘం, రజక వృత్తి దారుల సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించారు. నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతునికి ఆరు, ఐదేళ్ల వయసున్న ఇద్దరు మగ పిల్లలు ఉన్నారని నాగరాజు సోదరుడు బాడుగుల బుల్లయ్య తెలిపారు. గత మూడేళ్లుగా వ్యవసాయంలో రూ.45లక్షల అప్పు అయ్యిందని తెలిపారు. 16ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి పంట సాగు చేయగా కొంప ముంచిందని, అప్పుల బాధ తట్టుకోలేక, అప్పులు తీర్చే మార్గం కానరాక తన తమ్ముడు నాగరాజు ఆత్మహత్యకు పాల్పడ్డాడని వాపోయాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, పరిహారం ఇవ్వాలని, పిల్లల చదువుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. తహశీల్దారు స్వయంగా వచ్చి కౌలు రైతు అప్పుల వళ్ళ మృతి చెందినదని ప్రభుత్వానికి రిపోర్టు పంపుతున్నామని చెప్పారు. అందువల్ల వెంటనే కౌలు రైతు నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని కౌలు రైతు సంఘం నాయకులు ఎర్రం గోవిందరెడ్డి, పి ఏడుకొండలు, జి మహేష్, రైతు సంఘం నాయకులు భవనం సంజీవరెడ్డి, రజక వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, సిఐటియు నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, డేవిడ్, రైతు సంఘం నూతలపాడు గ్రామ నాయకులు హనుమంతరావు పరామర్శించారు.


యువకౌలురైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

ట్రిపుల్ ఐటిలో విద్యార్థుల ప్రతిభ


సాత్విక


గడ్డం మానసతేజ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఉన్నత మార్కులతో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీలు గ్రామానికి చెందిన సాత్విక, గడ్డం మానసతేజ నూజివీడులో ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించారని పాఠశాల హెచ్‌ఎం దారా బాలయ్య తెలిపారు. విద్యార్థినులను ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన జరుగుతుందని, మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఆర్థిక వ్యసులుబాటు పాటు మంచి ఫలితాలు సాధించాలని కోరారు.

పంగులూరు : మండలంలోని వివిధ పాఠశాలల నుండి 9 మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించారు. చందలూరు హైస్కూలు రెండి ఐదుగురికి సీట్లు వచ్చాయి. చింతలూరు హై స్కూల్‌కు చెందిన గొట్టిపాటి చంద్రిక, భూమా శ్రీలిఖిత, చందలూరి హారిక, బుద్దిగం రూపశ్రీ, కోమటి హేమశ్రీ ఒంగోలులోని ట్రిబుల్ ఐటీ కాలేజీలో సీట్లు వచ్చాయి. పాఠశాల హెచ్‌ఎం చందలూరు గిరిజ, ఉపాధ్యాయులు అభినందించారు. పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు పూల నాగ ప్రణతి నూజివీడు, రాయిని సాంబశివ మహేష్ ఒంగోలు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం కొప్పోలు రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు. బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మరపాల సాద్విక నూజివీడు, భవనం శివాని ఒంగోలు ట్రిబుల్ ఐటీలో సీటు సాధించారు. హెచ్‌ఎం బంగారుకొండ అభినందించారు.


మద్దుమాల మనీష



జల్లి క్రీస్తువీణ

మార్టూరు రూరల్ : ప్రభుత్వం విడుదల చేసిన ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో మండలంలోని కోలలపూడి జెడ్‌పి హై స్కూల్ విద్యార్థులు సీటు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం జి రామకోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. తమ పాఠశాల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు జల్లి క్రీస్తువీణ నూజివీడు, మద్దుమాల మనీషా ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివిన విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాదించడమేగాక ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఇదే పాఠశాల్లో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జల్లి రవి తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాల్లో చదివించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. వీరందరిని ఎంఈఓ వస్రాం నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.


భవనం శివాని


పరకాల సాద్విక


పూల నాగ ప్రణతి


రాయని సాంబశివ మహేష్



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

రోటరీ సేవలు విస్తృత పరచాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రోటరీ సేవలు విస్తృతం చేయాలని రోటరీ 3150 జిల్లా గవర్నర్ కె శరత్ చౌదరి అన్నారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయ ఆవరణలో రోటరీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వేడుకల్లో ఆయన మాట్లాడారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మద్దుమాల కోటేశ్వరరావు, మాదాల సాంబశివరావు, కోశాధికారిగా గరిమిడి శ్రీనివాసరావుచే గవర్నర్ శరత్ చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఇండక్షన్ అధికారిగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ వ్యవహరిం చారు. డాక్టర్ కొండవీటి రామకోటయ్య, గవర్నర్ అపాయింట్‌మెంట్స్ జిల్లా చైర్మన్ కొల్లా సింగారావు, ఆంధ్ర రీజియన్ జాయింట్ సెక్రటరీ సంకటి దినేష్‌రెడ్డి మాట్లాడారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా సేవలు అందించాలని కోరారు. జాష్టి వెంకట మోహనరావు, ఇంటూరి ఆంజనేయులు, తాళ్లూరి సాంబ శివరావు, చెరుకూరి నాగేశ్వరరావు, కుర్రా వెంకట రామయ్య, మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఈశ్వర ప్రసాద్, బసవ రాములు, రావి అంకమ్మ చౌదరి, చెరుకూరి అంజిబాబు, కందిమళ్ల రవిబాబు పాల్గొన్నారు.

ఇంచార్జి డిఎస్పీగా జగదీష్ నాయక్

ప్రజాశక్తి - చీరాల

ఇన్చార్జి డిఎస్పీగా పి జగదీష్ నాయక్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పనిచేసిన బేతపూడి ప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్‌పి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జగదీష్ నాయక్‌కు చీరాల డిఎస్పీగా తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు.


డిఎస్పీ జగదీష్ నాయక్


మృతదేహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సీనియర్ సభ్యులు గంగయ్య మృతి

ప్రజాశక్తి - చీరాల

సిపిఎం సీనియర్ సభ్యులు, పోస్టల్ యూనియన్ నాయకులు గండూరి గంగయ్య (78) అనారోగ్యంతో శుక్రవారం వేకువ జామున మృతి చెందారు. ఆయన మరణానికి సిపిఎం, సిఐటియు నాయకులు సంతాపం తెలిపారు. వివిధ ఉద్యోగ, కార్మిక ఉద్యమాల్లో గంగయ్య కృషిని గుర్తు చేసుకున్నారు. సిపిఎం చీరాల డివిజన్ కమిటీ సభ్యునిగా చీరాల పట్టణంలో జరిగిన ఇళ్ల స్థలాల ఆందోళనలు, పోస్టల్, మునిసిపల్ కార్మికుల ఆందోళనల్లో పాల్గొన్నారు. ఆయన అంత్యక్రియల లో సిపిఎం నాయకులు పి కొండయ్య, ఎం వసంతరావు, డి నారపరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు డి నాగేశ్వరరావు, ఎం రాంబాబు, కోటయ్య, ఆంజనేయులు, బి శ్రీనివాసరావు, బి సుబ్బారావు నివాళి అర్పించారు.


వాలంటీరు కూతురును పలకరిస్తున్న మాజీ సిఎం జగన్

వాలంటీర్ క్షేమాన్ని తెలుసుకున్న జగన్

ప్రజాశక్తి-వేమూరు

మండలంలోని చంపాడు గ్రామానికి చెందిన వాలంటీర్ ఎన్నికల ఫలితాల అనంతరం టిడిపి నాయకుల చేతిలో దెబ్బలు తిని గాయాల పాలైంది. వైసీపీకి అండగా ఉండి ఎన్నికల్లో పనిచేసిన దృక్పథంతో దళిత వాలంటీర్‌పై దాడి చేసి గాయపరచగా ఆమె చికిత్స పొంది కోలుకుంది. చికిత్స పొందిన వాలంటీర్ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి వరికుట్టి అశోక్ బాబు శుక్రవారం తాడేపల్లిలోని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నివాసానికి తీసుకువెళ్లి పరిచయం చేశారు. జరిగిన ఘటనను వివరించారు. ఈ మేరకు మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆమెకు భరోసా ఇచ్చారు. వైసిపి అండగా ఉంటుందని, భయపడాల్సిన పనిలేదని మనో ధైర్యం చెప్పి పంపించినట్లు వైసిపి నాయకులు తెలిపారు.


సూదనగుంట ఇందిరమ్మను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

వెంకటేశ్వర ప్రసాద్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - సంతనూతలపాడు

స్థానిక ఎపి గురుకుల పాఠశాల స్థల దాత సూదన గుంట వెంకటేశ్వర ప్రసాద్ 94వ జయంతి వేడుకలు పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల సిబ్బందికి బట్టలను బహుకరించారు. ఆయన ధాతృత్వాన్ని అభినందించారు. అనంతరం స్థల దాత వెంకటేశ్వర ప్రసాద్ సతీమణి ఇందిరమ్మ, వారి కుమారుడు అరుణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్ అందాలి : డిఇఒ

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర పేర్కొన్నారు. ఎంఇఒ-2 శివాజీతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంఆర్‌సి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది నుంచి అమలయ్యే సిబిఎస్‌సి సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే విషయం గురించి విద్యార్థులకు వివరించారు. 10వ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌లు అందరికి అందాయా? లేదా అని వాకబు చేశారు. పాఠశాల పరిపాలనా వ్యవహాలన్నీ సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు సుబ్రమణ్యంకు సూచించారు. అనంతరం ఎంఆర్‌సికి వెళ్లి సిబ్బంది హాజరు నమోదు పరిశీలించారు. అనంతరం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అక్కడ చేపట్టిన నాడు-నేడు పనులపై ప్రధానోపాధ్యాయుడు, ఇంజినీరింగ్ అధికారితో సమీక్షించారు. పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని, స్టాప్ డెంగ్యూ, స్టాప్ డయేరియాపై అవగాహనా కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 కె. శివాజీ, ప్రధానో పాధ్యాయులు వీరాస్వామి, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిఇఒ సుభద్ర

భూ వివాదంపై మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-పొదిలి

కనిగిరి పట్టణానికి చెందిన ఓ పేద బ్రాహ్మణుడికి సంబంధించిన భూ వివాదంపై ఎంఆర్‌పిఎస్ నాయకులు అమరావతిలోని ప్రజాదర్బార్‌లో ఐటి మంత్రి నారా లోకేష్‌ను కలిసి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ కనిగిరి పట్టణానికి చెందిన పేద బ్రాహ్మణుడు పంచాంగుల వెంకటసుబ్బయ్య భూమికి సర్వహక్కులు ఉన్నట్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయంలో కొందరు వైసిపి నాయకులు ఆ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతేక కాక భూ యజమాని వెంకటసుబ్బయ్య, అతని కుమార్తె, అల్లుడుపై పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసు పెట్టినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి లోకేష్ భూవిషయంపై సమగ్రంగా విచారణ జరిపించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు గురజాల బాబురావు, మర్రిపూడి మండల మాజీ కోఆప్షన్ సభ్యులు గురిజాల నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మర్రిపూడి మండల బీసీ నాయకుడు కాశయ్య, శ్రీను, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నారు.



మంత్రి లోకేష్‌తో మాట్లాడుతున్న నాయకులు



మంత్రి నారాయణతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగులేటి నారాయణను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అమవరాతిలోని రాష్ట్ర సచియవాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిద్దలూరు నగర పంచాయతీ అభివద్ధికి సహకరించాలని కోరారు. పశ్చిమ ప్రకాశంలో అత్యంత వెనుకబడిన గిద్దలూరు నియోజకవర్గ అభివద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు.

మంత్రికి శుభాకాంక్షలు

రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, మార్కెటింగ్, సహకార మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'ఐకిడ్స్'లో బెలూన్స్‌డే

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో బెలూన్స్ డే శుక్రవారం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ షేక్ రజియా, ప్రిన్సిపల్ షేక్ షరీఫ్ అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రంగులు బెలూన్లతో అలరించారు. చిన్నారులకు గాలి, పర్యావరణం, బెలూన్స్ డే యొక్క ప్రాముఖ్యత గురంచి వివరించారు. కిండర్ గార్టెన్ విద్యార్థులు తమ తరగతి గదులను రంగురంగుల బెలూన్‌లు మరియు వివిధ రైమ్స్‌తో అలంకరించి ఉత్సాహంగా వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యకమంలో ఉపాధ్యాయులు జబీనా, సంధ్య, షఫియా పాల్గొన్నారు.

కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న కందిపప్పు, సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి నగర పంచాయతీలోని గడియార స్తంభం సెంటర్, రామాలయం మరియు శివరాజ్ నగర్‌లో పౌర సరఫరాల శాఖ ద్వారా సబ్సిడీపై కందిపపు, సన్నబియ్యం పంపిణీని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల అవసరాలు తీరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, కమిషనర్ మహేశ్వరరావు, ఆర్ఐ నరసింహారావు, విఆర్ఒ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు విసి.రెడ్డి దారం సుబ్బారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, వెంకటరావు, వై. సుబ్బయ్య నాగమణి పాల్గొన్నారు.

గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్, మున్సిపల్ కాంప్లెక్ రూమ్ 1 లో పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబిడ్సీపై కందిపప్పు, బియ్యం పంపిణీ కేంద్రాలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సిద్ధార్ధ, టిడిపి నాయకులు సయ్యద్ షానేశా వలి, పాలుగుళ్ల చిన్న శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.



కందిపప్పు విక్రయాన్ని ప్రారంభిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

నిత్యావసరాలు ..

సరసమైన ధరలకు అందజేయాలి

మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజాశక్తి-మార్కాపురం

నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకే ప్రజలకు అందుబాటులో ఉంచాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా వ్యాపారులకు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సరుకులు ఇవ్వాలన్నారు. పట్టణంలోని హోల్ సేల్ షాపులను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్ శుక్రవారం పరిశీలించారు. ధరల పట్టిక అందరికి కనిపించేలా ప్రదర్శించాలన్నారు. అధిక రేట్లకు సరుకులు అమ్మకం చేపడితే షాపుల సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ ఆర్.మోహన్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సివిల్ సప్లయ్ డిటి తిరుపతిరెడ్డి తదితరులు



సరుకులు అందజేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



భవిత కేంద్రంలో పరిశీలిస్తున్న రమేష్ బాబు

భవిత కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి- కొత్తపట్నం

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రాన్ని జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ రమేష్ బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా భవిత కేంద్రంలోని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిలా, ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉషారాణి పాల్గొన్నారు.



మంత్రి లోకేష్‌తో టిడిపి నేత మస్తానయ్య

మంత్రిని కలిసిన మస్తానయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.మస్తానయ్య విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్‌ను టిడిపి నేత మస్తానయ్య తమ కుటుంబ సభ్యులతో గురువారం కలిశారు. ఈ సందర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ మార్కాపురం నియోజక వర్గంలో తాగునీటి సమస్య తీర్చాలన్నారు. మార్కాపురం జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల ప్యాకేజి మీ హయాంలో జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మస్తానయ్యను అభినందించారు.

ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం కలికివాయ రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆత్మ 2024-25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ప్రకతి వ్యవసాయం మరియు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఎఒ వీరగంధం వెంకట శేషమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు, పురుగు మందులు విచక్షణా రహితంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీంతో నేల, గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతుకు నికర ఆదాయం తగ్గుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులు అవగాహన కలిగి ఉండి రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించాలన్నారు. సిఫారసు మేరకే ఎరువులు, పురుగు మందులు వినియోగించాలన్నారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాశినులు , వేప కషాయం లేదా వేప నూనె లాంటి ప్రకతి వనరులను వినియోగించడంతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి ఎ. శైలజరాణి మాట్లాడుతూ మట్టి నమూనా తీసే విధానం, మట్టి పరీక్షా ఫలితాలను అనుసరించి ఎరువుల వినియోగం, సమస్యాత్మక భూముల యాజమాన్యం గురించి వివరించారు. అనంతరం ప్రకతి వ్యవసాయం మరియు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించి తెలుగులో ప్రచురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిఆర్ పివెంకట రమణ, స్థానిక ఎఒ సుధాకర్, విఎఎ శారద, రైతులు పాల్గొన్నారు.



రైతులకు కరదీపిక అందజేస్తున్న అధికారులు

భూమా సుబ్బయ్యకు నివాళి

ప్రజాశక్తి -పొదిలి : పొదిలి పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు భూమా సుబ్బయ్య ప్రథమ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి టిడిపి, వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకట నారాయణబాబు, మర్రిపూడి ఎంపిపి వాక వెంకట రెడ్డి, టిడిపి నాయకులు సామంతపూడి నాగేశ్వరరావు, యర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కల్లూరి సోమయ్య, తలమల వెంకట్రావు, తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు మెట్టు వెంకట రెడ్డి, కంకణాల రమేష్, జి శ్రీను, యక్కలి శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

అభివృద్ధిపై చంద్రబాబుకు ఏలూరి వినతి

◆ పర్చూరు అభివృద్ధికి సహకరించండి ◆ బస్సు ప్రమాద బాధితులను ఆదుకోవాలి ◆ పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి ◆ ఫారం 7పై సిట్ దర్యాప్తు చేయించాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్, పర్చూరు

ముఖ్యమంత్రి చంద్రబాబుతో శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. సచివాలయంలోని సీఎం చాంబర్‌లో ఆయన కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. చిలకలూరిపేట సమీపంలోని పసుమర్రు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున పరిహారం అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పొడిగింపుకు అనుమతులు ఇచ్చి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజక వర్గంలో 25వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని విన్నవించారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా గత వైసిపి ప్రభుత్వంలో వైసీపీ నేతలు, అధికారులు ఓటు హక్కును హరించేందుకు పెట్టిన ఫారం7 దరఖాస్తులపై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కోరారు. వరద సమయంలో పంట ముంపుకు గురి కాకుండా కాలవల మరమ్మత్తులు చేపట్టి డ్రైన్‌లను పటిష్టం చేయాలని అన్నారు. స్పందించిన సీఎం బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు, గుంటూరు ఛానల్ పొడిగింపు, కాలువల మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రగతికి తన సహకారం అందిస్తానని సీఎం పేర్కొన్నారు. జిల్లాలో పాలనాపరమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాను ప్రగతిపథంలో అగ్రభాగంలో నిలిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు వద్ద మే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు పరిహారం ప్రకటించాలని సీఎం చంద్రబాబును కోరినట్లు తెలిపారు. బస్సు ప్రమాదం ఘటన తీవ్ర వేదనకు గురి చేసిందని పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వాళ్లు చిన్నగంజాం మండలానికి చెందిన వారని తెలిపారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సిఎంను కోరినట్లు తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని సిఎంను కోరినట్లు తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపుతో తాగు, సాగునీరు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వంలో రూ.275కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. కానీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులను రద్దు చేసిందని పేర్కొన్నారు. ఛానల్ పొడిగింపుతో 50 గ్రామాలకు త్రాగునీరు, 50వేలు ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. గుంటూరు ఛానల్ పూర్తయితే 48గ్రామాల రూప రేఖలు మారుతాయని అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా వైసిపి నేతలు ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేశారని అన్నారు. దీనిపై విచారణ చేపట్టేందుకు సిట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అధికారం కోసం వైసిపి నేతలు తెలుగుదేశం సానుభూతి పరులు, ప్రతిపక్షానికి చెందిన 24వేల ఓట్లు తొలగించేందుకు ఫామ్ 7 దరఖాస్తులు చేశారని వివరించారు. ఈ కుట్రలో వైసిపి నాయకులు, కార్యకర్తలు 600 మంది పనిచేశారని వివరించారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ఓట్లను తొలగించేందుకు అక్రమ మార్గంలో ప్రయత్నించిన వైసిపి నేతలపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని అన్నారు. కుట్రలకు పాల్పడిన వారిపై ఎలాంటి విచారణ జరపకుండా 52 మందిపై తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి కేసును నీరుగార్చారని అన్నారు. సిట్ ఏర్పాటు చేసి కేసును త్వరితగతిన చేదించి చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరారు. నియోజక వర్గంలో 25వేల మందికి నివాస స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణా డెల్టా డ్రైనేజీ వ్యవస్థ కాలువలు పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. వాగుల కట్టలు తెగిపోయి, వరద నీరు ప్రవహించేలా లేకపోవడం వల్ల ప్రతి ఏటా 70వేల ఎకరాల ఆయకట్టు నీట మునుగుతుందని తెలిపారు. పంటలను కాపాడేందుకు తక్షణమే పునరుద్ధరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ కాలువలన్నీ రొంపేరు డ్రైనేజీ బేసిన్, గుంటూరులోని నల్లమడ డ్రైనేజీ బేసిన్ వ్యవస్థల క్రింద ఉన్నాయని తెలిపారు. డ్రైన్ నీరు ప్రవహించేలా కొన్ని కాలువలు మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. తక్షణమే పనులు చేపట్టేలా నిధులు మంజూరు చేయాలని కోరారు.



సిఎం చంద్రబాబుతో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు



చోరీ ఘటన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గండి పార్వతి దేవస్థానంలో చోరీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని హిందూ స్మశాన వాటికలోని గండి పార్వతి దేవస్థానంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. దేవస్థానంలోని ఇనుప గ్రిల్స్‌కు ఉన్న తాళాన్ని పగలకొట్టి దేవస్థానంలోని వెండి, బంగారు వస్తువులను దొంగిలించారు. ఘటన సమాచార తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు, వేమూరు సీఐ రామకృష్ణ ఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. వేలిముద్రల నిపుణులు పరిశీలన చేపట్టారు. ఘటనకు కారకులైన దుండగలను త్వరలోనే అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



మోంట్‌ఫోర్ట్ లీడర్ల ప్రమాణ స్వీకారంలో ఎంఇఒ కె సురేష్

మోంట్‌పోర్ట్ కేబినెట్ లీడర్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని నగరం గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు, ఎంఇఒ కె సురేష్ అన్నారు. పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ క్యాబినెట్ లీడర్ల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలు తల్లి, దండ్రులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దేశంలో విభిన్న మతాలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం కలిగి చదువుకోవాలని అన్నారు. చదువుతోపాటు క్రీడలు ద్వారా మానసిక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. పాఠశాలలో వివిధ నృత్యాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి మంచి నాయకత్వ లక్షణాలను కలిగి దేశానికి మంచి నాయకులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. విద్యార్థుల్లో పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెరిగేలా నాలుగు గ్రూపులుగా విభజించి వివిధ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సదర్భంగా పాటశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని సరైన మార్గంలో నడిపించేది నిజమైన నాయకులేనని అన్నారు. కావున విద్యార్థులు మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ పాస్ట్, పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు మృతదేహానికి నివాళి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు గ్రామంలో ఆత్మ హత్య చేసుకున్న యువ కౌలు రైతు భాడుగుల నాగరాజు భౌతిక కాయాన్ని పర్చూరు ఎడిఎ, ఎఒ చిలకలూరిపేట జనరల్ హాస్పిటల్లో చూసి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆత్మ హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎడిఎ ఎస్ మోహనరావు, ఎఒ ఎస్ రామమోహనరెడ్డి ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న అధికారులు

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కాకానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన విద్యార్థు లకు ఉపకార వేతనాలు శుక్రవారం పంపిణీ చేశారు. సభకు ఎంఎన్‌సిహెచ్ గురవయ్య అధ్యక్షత వహించారు. విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మాట్లాడుతూ గత ఏడాది అద్దంకి, జె.పంగులూరు, ఇంకొల్లు నుండి మండలానికి ఐదుగురు చొప్పున 15 మందికి రూ.1.50లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కొత్తగా 15మంది విద్యార్థుల తోపాటు గత ఏడాది ఇచ్చిన 15మందిని కలిపి 30మందికి రూ.10వేలు చొప్పున రూ.3లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు ఫౌండే షన్‌కు రూ.20వేలు, పెంటాల గంగాధర్ రూ.20వేలు, సిండికేట్ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ తాళ్లూరి బాబురావు రూ.10వేలు డొనేషన్ ప్రకటించారు. సింగ్, సుబ్బాయమ్మ కూడా కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రతిభా స్కాలర్‌షిప్‌కు ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున రూ.20వేలు ఇస్తామని ప్రకటించారు. దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, బోడెంపూడి రామమూర్తి జ్ఞాపకార్థం వారి మనవరాలైన డాక్టర్ దూళిపాళ్ల షర్మిల ప్రియాంక సౌజన్యంతో విద్యార్థినీ విద్యార్థులకు రూ.3లక్షల విలువైన చెక్స్ అందజేశారు. మనం త్రిమూర్తులు, బోడంపూడి జయశంకర్, మాపర్తి సాంబశివరావు, ఎంఈఓ గంగాధర్, సుధాకర్, చప్పుడు వీరయ్య, మల్లాది శ్రీనివాసరావు, పిడి ముద్దన విష్ణుప్రసాద్, తిమ్మాయపాలెం జడ్పీఉన్నత పాఠశాల హెచ్‌ఎం పెంటల్ గంగాధర్, చక్రాయపాలెం జడ్పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోట శ్రీనివాసరావు, గంగవరం రిటైర్డ్ హెచ్‌ఎం కె కమలాకరరావు పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - అద్దంకి

భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ విజయ నిర్మల అన్నారు. కలవకూరు రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణలో ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకంపై ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎక్కువ శాతం భూముల్లో కర్బన శాతం తక్కువగా ఉందని, భూమిలో కర్బన శాతం పెంపొందించడానికి పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నాలని సూచించారు. డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ బాల మురళీధర్ నాయక్ మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటల్లో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త రాధాకృష్ణ మాట్లాడుతూ పసుపు, మిరప పంటల సాగు, ఎరువుల యాజమాన్య పద్ధతులు వివరించారు. శిక్షణా కేంద్రం ఎడిఎ రత్న కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. విచ్చలవిడిగా పురుగు మందులు, ఎరువుల వాడకం వలన భూమి ఆరోగ్యం, మనుషుల ఆరోగ్యం పూర్తిగా దెబ్బ తింటుందని తెలిపారు. అధిక రసాయన ఎరువులు వాడకం వలన భూమి చౌడు బారుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం రాయితీపై ఇచ్చే పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎడిఎ కె ధనరాజు సూచించారు.



కర పత్రం ఆవిష్కరిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల



బోల్తా పడ్డ ఆర్టీ సీ బస్సును పరిశీలిస్తున్న ఎస్ఐ

పంట కాలువలో ఆర్టీసీ బస్సు బోల్తా

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెలపాడు గ్రామాల మధ్య ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు శుక్రవారం పంట కాల్వలో బోల్తాపడింది. ఇంకొల్లు నుండి అద్దంకి వెళుతూ రాత్రి సమయంలో ప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా బస్సు లైట్లు ఆగిపోయాయి. దీంతో బస్సు ఎటువైపు వెళుతుందో డ్రైవర్ పిచ్చయ్యకు అర్థం కాలేదు. బస్సును కంట్రోల్ చేసేలోపే పంట కాల్వలో బోల్తా పడింది. ఆ సమయంలో బస్సులో 19మంది ప్రయాణికులు, కండక్టర్ సురేష్ ఉన్నారు. ప్రయాణికులంతా ఒక్కసారిగా కేకలు వేస్తూ బస్సు నుండి బయటకు వచ్చారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేదని రేణింగవరం ఎస్ఐ కెకె తిరుపతిరావు తెలిపారు.



స్థలం పరిశీలిస్తున్న ఆర్‌డిఒ సూర్యనారాయణరెడ్డి

కార్పెంటర్స్ దుకాణాల పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

టౌన్ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ షాపులను ఆర్డిఓ సూర్యనారాయణరెడ్డి, తహశీల్దారు సుభాని, సర్వేర్, విఆర్ఒ ఎస్‌కె భాష శుక్రవారం పరిశీలించారు. టిడిపి నాయకులు కాకాని అశోక్, వడ్లవల్లి పూర్ణచంద్రరావు, కార్పెంటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ దాడి చెన్నకేశవులు, సెక్రటరీ తక్కెళ్ళ నాగేశ్వరావు, పొన్నపల్లి మల్లికార్జున, ఏజెండ్ల ఆంజనేయులు, చెన్నుపల్లి కోటిలింగాచారి, ఆళ్లగడ్డ వీర సుందరాచారి పాల్గొన్నారు.

అద్దంకిలో చారిత్రక ఆనవాళ్లు

ప్రజాశక్తి - అద్దంకి

ఉమ్మడి ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఒక పట్టణం అద్దంకి. దీనిని మొదట రెడ్డి రాజులు తమ రాజధానిగా చేసుకొని పరిపాలన సాగించారని చరిత్ర చెబుతోంది. తర్వాత వీరు తమ రాజధానిని అద్దంకి నుండి కొండవీటికి మార్చుకొన్నారు. వీరి కాలంలో 'ఎర్రన' అనే మహా కవి ఉండేవారు. ఆయన మహా భారతంలో ఒక పర్వాన్నీ పూర్తి చేసినప్పటికి తను పూర్తి చేసానని చెప్పలేదు. తర్వాత తరం వారు ఆయన భాషా శైలిని అర్థం చేసుకొని ఇది కచ్చితంగా ఎర్రన పూర్తి చేసి ఉంటాడని భావించారు. అదే నిజమైంది. మహాకవి శ్రీనాథుడు కోటకట్టలోని శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో 4రోజులపాటు అక్కడే ఉండి కొన్ని శాసనాలు రచించినట్లు చరిత్రకారులు తెలిపిన సందర్భాలు ఉన్నాయని, ఈ ఊరిలో ఒక శాశనం లభ్యమైంది. ఆ శాశనంలో ఈ విధంగా వ్రాసి ఉంది. "అద్దంకిలో 101 గుళ్ళు కాని, 101 బావులు కాని లేవు అని చెప్పేవారు తరువాయి జన్మలో గాడిదగా పుట్టు గాక" అని వ్రాసి ఉంది. అందుకే అద్దంకిని పద్య శాసనానికి పుట్టినిల్లు అంటారు. ఈ గాడిద శాసనాన్ని భవాని సెంటర్లోని వినాయక స్వామి దేవస్థానం ఎదురుగా భూమిలో దాదాపు 20 అడుగుల లోతులో శాసనం పదిలమై ఉంది. గత నాలుగు సంవత్సరాల క్రిందట విజ్ఞాన్ జ్యోతి చంద్రమౌళి ఆధ్వర్యంలో గాడిద శాసనాన్ని వెలుగు తీసేందుకు ప్రయత్నాలు జరిపినప్పటికీ అవి సఫలం కాలేదు. ఆ ప్రాంతంలో మరల తీసిన గుంటలను పూడ్చివేశారు. టంగుటూరి ప్రకాశం పంతులు బాల్యంలో ఇక్కడ చదువుకొన్నారు.

పట్టణం దినదిన అభివృద్ధి చెందుతున్నప్పటికీ అద్దంకి గొప్పతనం చిరస్మనీయమని విద్వాన్ జ్యోతి చంద్రమౌళి అన్నారు . అద్దంకిలో "గుండ్లకమ్మ" అనే నది ప్రవహిస్తున్నది. ఈ నది ప్రక్కన నివాస గ్రామాలు పాడిపంటలతో ప్రజలు తొలతూగారు.

అద్దంకి (ఉత్తర) (దక్షిణ) నామకరణాలు

మండలంలో ప్రధాన పట్టణం ఇది. మండల కేంద్రమైన అద్దంకి నుండి 10కిలోమీటర్ల దూరం లోను సమీప గ్రామాలు ఉన్నాయి. సమీప పట్టణమైన ఒంగోలు నుండి 36కిలో మీటర్ల దూరంలోనూ అద్దంకి ఉంది. 2011 భారత జనగణన గణాంకాల ప్రకారం ఈ గ్రామం 25వేలపై చిలుకు ఇళ్లతో దాదాపు 60వేల నుండి 70వేల వరకు జనాభాతో జనాభాతో 6378 హెక్టార్లలో విస్తరించి ఉంది. గ్రామంలో మగవారి సంఖ్య కంటే ఆడవారి సంఖ్య ఎక్కువగా ఉంది.

అద్దంకి పేరు వెనుక చరిత్ర

అద్దంకిలో అద్ద మరియు అంకి అనే ఇద్దరు ప్రేమికులు తమ ప్రేమ కోసం, ప్రాణలను సమర్పించుకొన్నారు. అందుకే ఈ ప్రాంతానికి అద్దంకి అని పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతుంటారు. రాష్ట్రంలో ఎక్కడైనా అద్దంకి అనే నామకరణం లేకపోవడం మరింత విశేషమని చరిత్రలో అద్దంకి నిలిచిపోయింది. పట్టణంలో బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిన్నపాటి సబ్ జైల్, ప్రస్తుతం పని పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం, పాత పోలీస్ స్టేషన్ ఉన్నాయి. ఇటీవల కాలంలో పాత పోలీస్ స్టేషన్‌ను పడగొట్టారు, పడగొట్టి సమయంలో దీనిలో ఉపయోగించిన కలప లక్షల విలువ చేస్తుందని ప్రజలు చర్చించుకుంటారు. విక్టోరియా రాణి అద్దంకికి వచ్చిన సమయంలో ఆమెకు పట్టణానికి వచ్చిన గుర్తుగా ప్రస్తుతం పాత పశు వైద్యశాలలో వారి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు చరిత్రలో ఉంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి పదవి దక్కడం మరింత విశేషం అన్నారు.

అద్దంకి పట్టణ ప్రముఖులు

ఆశుకవితా చక్రవర్తులుగా ప్రఖ్యాతిచెందిన కొప్పరపు సోదర కవులు ఈ కొప్పరం గ్రామంలో ఉన్నారు. వీరితోపాటు రంగస్థల నటులు అద్దంకి మాణిక్యాలరావు, బండారు రామారావు, అద్దంకి శ్రీరామమూర్తి, ఎర్రగుంట్ల అక్కయ్య, పుట్టంరాజు శంకర్రావు తదితరులు ఉన్నారు.

అద్దంకి ప్రధాన వ్యాపారం

అద్దంకి పరిసర ప్రాంత గ్రామాల్లో తిమ్మాయపాలెం గ్రామ సమీపంలో దర్శి రోడ్డు పార్వతీపురం రోడ్డులో ఇటుక బట్టీలు ఉత్సాహవంతులు ఏర్పాటు చేశారు. ఇటుక తయారీకి ప్రధాన అవసరమైన మట్టి తిమ్మాయపాలెం, పార్వతీపురం, కొటికలపూడి, తిమ్మారెడ్డిపాలెం గ్రామాల రైతుల వద్ద భూమిని కొనుగోలు చేసి ఇటుక తయారీ చేస్తారు. ఈ మట్టితో తయారు చేసిన ఇటుకలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా అమ్మకాలు జరుపుతారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో అద్దంకి ఇటుక అమ్మబడునని నామఫలకాలు ఏర్పాటు చేశారు. అద్దంకి ఇటుకను చిత్తూరు, శ్రీశైలం, కర్నూలు జిల్లాలకు కూడా ఇటుక సరఫరా జరుగుతుంది. మండలంంలోని కుంకుపాడు గ్రామంలో కళ్ళం స్పిన్నింగ్ మిల్లు వ్యాపారవేత్తలు ఏర్పాటు చేశారు. ఈ స్పిన్నింగ్ మిల్లులో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించారు. ఆ కుటుంబాలకు ఆర్థికంగా కళ్ళం స్పిన్నింగ్ మిల్ యాజమాన్యం వారి జీవన విధానానికి అనుకూలంగా ఉందని చెప్పవచ్చు. నిరుద్యోగంతో ఇప్పుడు రాష్ట్రం అల్లాడిపోతుంది. అద్దంకి ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు రాబట్టగలిగితే కొంతమేర యువత ఉద్యోగాల్లో ఉంటారని సిపిఎం కార్యదర్శి సిహెచ్ గంగయ్య తన అభిప్రాయాన్ని తెలిపారు. నిరుద్యోగం తగ్గిపోయి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉందన్నారు.



కందిపప్పు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక పేరాల చిన్నరాథం సెంటర్ నందు ప్రజలకు అందుబాటులో నిత్యవసర వస్తువులు ఏర్పాటు చేసిన కేంద్రంలో తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు విక్రయాలు చేపట్టినట్లు ఆర్డీఒ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. బియ్యం కిలో రూ.49, ముడి బియ్యం కిలో రూ.48, దేశివాలి కందిపప్పు కిలో రూ.160 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రైస్, దాల్ మిల్లర్ అసోసియేషన్‌ను లాభాల్లో కొంత తగ్గించుకుని తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు ఇవ్వటం అభినందనీయమని అన్నారు. ఎవరైనా సరే ఆధార్ కార్డు చూపించి బియ్యం, కందిపప్పు కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఎక్కడైనా అక్రమ నిలువలు, కృత్రిమ కొరత సృష్టిస్తే ఉక్కు పాదం మోపుతానని హెచ్చరించారు. టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కౌతరపు జనార్ధనరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజ్జవల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసి గుద్ధంటి చంద్రమౌళి, లావేటి శ్రీనివాసతేజ, మొహిద్దిన్, తేలప్రోలు నాగేశ్వరరావు, ఉల్లిపాయల సుబ్బయ్య, మంగపతి, రవీంద్ర, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్ పాల్గొన్నారు.

14న గంగవరంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గంగవరంలో ఈనెల 14న ఆదివారం రెగ్యులర్ బిపి, షుగరు వ్యాధిగ్రస్తులకు వైద్య శభిరం మంచాల వెంకట రామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ మంచాల రమేష్ కుమార్, డాక్టర్ ఎ సాంబయ్య వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. రెండు నెలలకు సరిపడా మందులను కేవలం రూ.200లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కరి సత్యనారాయణరావు, కరి రామయ్య స్మారకార్థం వారికి కుటుంబసభ్యుల ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి - పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరులో కొన్ని ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. కొద్దిపాటి మరమ్మతులు చేస్తే వినియోగంలోకి తీసుకువచ్చే ప్రభుత్వ భవనాలు ఉన్నాయి. అయినప్పటికీ రూ.వేలల్లో అద్దె చెల్లించి అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. కొన్ని భవనాలు ఆలనా పాలనా లేకుండా నిరుపయోగంగా ఉండటం మరికొన్ని ఆక్రమణకు గురవుతున్న అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి అంజయ్య చేతుల మీదుగా పర్చూరులో ఎంపీడీఒ కార్యాలయం ప్రారంభించారు. ఆ కార్యాలయం కొద్దిపాటి శిథిలావస్థకు చేరింది. ఆ కార్యాలయంతో పాటు స్థానిక తహశీల్దారు కార్యాలయం దగ్గరలో గిరిజన సంక్షేమ గురుకుల వసతి గృహం నిరుపయోగంగానే ఉంది. రూ.లక్షల విలువ చేసే ఈ భవనాలు కొద్దిపాటి మరమ్మత్తులు చేస్తే ఉపయోగంలోకి తీసుకురావచ్చు. ఇలాంటి భవనాలను సైతం అధికారులు పట్టించుకోవడం లేదు. వాటిని వినియోగంలోకి తేవడం తమ పనికాదన్న రీతిలో వ్యవహరించటం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



పర్చూరులోని పాత మండల ప్రజా పరిషత్ భవనం

గ్రామ చావిడి అన్యాక్రాంతం

స్థానిక పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న రూ.లక్షల విలువ చేసే ఒకప్పటి తహశీల్దారు కార్యాలయం, ఆ తర్వాత గ్రామచావిడిగా ఉపయోగించిన భవనం ఇప్పుడు నిరుపయోగంగా ఉంది. కొందరు అన్యాక్రాంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నా ఆ భవనాన్ని కాపాడేందుకు పట్టించుకునే అధికారులే కనిపించడంలేదు. గ్రామం నడిబొడ్డున ప్రధాన రహదారిలో ప్రభుత్వ భవనం ఉన్న దాని వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి ఏర్పడింది. విలువైన ప్రభుత్వ భవనాలు అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అద్దె భవనాల్లో కార్యాలయాలు, వసతి గృహాలు

పర్చూరులోని రిజిస్టార్ కార్యాలయం గత రెండు దశాబ్దాలకుపైగా అద్దె భవనాల్లో కొనసాగటం విమర్శలకు కారణమవుతుంది. దీంతోపాటు గృహ నిర్మాణ శాఖ కార్యాలయం, గిరిజన సాంఘిక సంక్షేమ వసతి గృహం, కో - ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు, విద్యుత్ శాఖ కార్యాలయం, అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ కార్యాలయాలు నేటికీ రూ.వేలకు వేలు అద్దె చెల్లించి అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనంలో వసతులు ఉన్నా ఆ భవనాన్ని సైతం ఖాళీ చేసి నిరుపయోగంగా ఉంచి అరకొర వసతులతో ఉన్న అద్దె భవనంలో నిర్వహించటం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా గిరిజన గురుకుల వసతి గృహం



అన్యాక్రాంతానికి సిద్ధంగా ఉన్న గ్రామ చావిడి



పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

డయేరియా నివారణకు చర్యలు

ప్రజాశక్తి - రేపల్లె

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటివి ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఎంపీడీఒ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ప్రజారోగ్య భద్రత కోసం స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని మండలంలోని అన్నీ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి తిరి గి ఎక్కువ రోజులు నీటినిల్వ ఉంచకుండా ఉండేలా గ్రామ స్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎం సుధా

హెల్మెట్ ధరిస్తేనే సురక్షిత ప్రయాణం

ప్రజాశక్తి - చీరాల

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు భవన సముదాయం నందు న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సదస్సులో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం సుధా మాట్లాడారు. ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడు కోవడంతో పాటు కుటుంబ సభ్యులను అనాధలుగా మార్చకుండా ఉండవచ్చని అన్నారు. భారీ జరి మానాల నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రెహనా మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం ద్వారా ఎవరి ప్రాణాల్ని వాళ్ళు కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి రమేష్ బాబు, సోషల్ వర్కర్ పిఎల్‌విఎస్‌డి మతీన్, న్యాయవాదులు పాల్గొన్నారు.



ఈదులమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

వైభవంగా ఈదులమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని ఈదుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ ఈదులమ్మ తల్లి తిరునాళ్ళ సంబరాలు గత నాలుగు రోజుల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామ శివారు రెడ్లపాలెం, వైరంవారిపాలెం గ్రామానికి అమ్మవారు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ గ్రామస్తులు ఈదులమ్మ, అద్దంకి నాంచారమ్మ, పోతురాజు స్వామికి ఘనంగా స్వాగతం పలికి సంబరాలు చేస్తున్నారు. తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తిశ్రద్ధలతో తరలి వచ్చారు. ఈ నెల 15వరకు సంభరాలు నిర్వహించినట్లు ఆళ్ల చౌదరి తెలిపారు. నిర్వాహకులు ఆళ్ల పూర్ణచంద్రరావు, చింతల వెంకట సుబ్బారావు, చింతల వెంకట నరసింహారావు, చింతల వీరయ్య పాల్గొన్నారు.

డీఎస్సీలో వయోపరిమితి పెంచాలి


విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



లోకేష్‌కు అర్జీ ఇస్తున్న దృశ్యం

డీఎస్సీలో మూడు సంవత్సరాల వయోపరిమితిని పెంచి ఆరిపోయిన తమ జీవితాలలో చిరుదీపం వెలిగించాలని డియస్‌సి వయోపరిమితి దాటిన నిరుద్యోగులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విన్నవించుకున్నారు. నిరుద్యోగులు శుక్రవారం 'నిరుద్యోగుల ఆత్మశోధన' పేరిట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు లేఖ రాశారు. ఎన్నికల ముందు డి.యస్.సి. ఇచ్చేసరికి ఐదు సంవత్సరాల నుండి ఎదురుచూసిన ఎన్నో లక్షల మంది నిరుద్యోగులకు వయోపరిమితి దాటి.. తమ కుటుంబాలు బజారున పడ్డాయన్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రజాభిప్రాయ సూచనలకు పెద్ద పీట వేయడం హర్షనీయమన్నారు. తమపై దయచూపి డియస్‌సిలో వయోపరిమితిని మూడు సంవత్సరాల పాటు పెంచాలని కోరారు.



చెక్కు అందజేస్తున్న మారెళ్ల సుబ్బారావు, సర్దార్

గుండె వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విజయవాడకు చెందిన విప్పర్ల రంగారావు గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. డాక్టర్లు గుండె వేగంగా కొట్టుకుంటుందని పేస్ మేకర్ పెట్టాలని చెప్పారు. ఆయన ఆర్థిక ఇబ్బందులతో ఒంగోలు ఏఆర్ ఏఎస్‌పి అశోక్‌బాబును సంప్రదించారు. సూర్య శ్రీ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్‌కు అశోక్‌బాబు వివరాలు చెప్పిన వెంటనే స్పందించి.. దాతల సహకారంతో ట్రస్టు కార్యాలయంలో రంగారావు కుమారుడు సేమేంద్రకు ట్రస్ట్ సెక్రటరీ సర్దార్‌బాషా, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం చెక్కు ప్రవాస భారతీయుడు కిలారి ప్రవీణ్ సహకారంతో అందజేశారు. మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకులు సర్దార్‌బాషా, షహనాజ్ దంపతులు 40 మంది వికలాంగులకు వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఇక్కడ పనులు కావు..అక్కడికి పోదాం..

- వైసిపి కార్పొరేటర్లను టిడిపిలో చేర్చే యత్నాలలో ఓ కార్పొరేటర్
- పది మందిగా పార్టీ మారితే ప్రయోజనం ఉంటుందని హితబోధ
- మేయర్‌కు సన్నిహితుడు కావడంతో డైలమాలో ప్రజాప్రతినిధులు
- విషయం తెలిసి.. సదరు కార్పొరేటర్‌పై బాలినేని సీరియస్..?

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

'మనకు రెండేళ్లు పదవీ కాలం ఉంది.. ఇక్కడ ఉన్నామంటే మన పనులేమీ కావు...అక్కడికి (టిడిపిలోకి) వెళ్లామంటే మన పనులు చక్కబెట్టుకోవచ్చు. అయితే ఒక్కొక్కరిగా వెళితే ప్రయోజనం ఉండదు. గుర్తింపు కూడా ఉండదు. ఒకేసారి పది మందిమి పోతే ప్రయోజనం, గుర్తింపు రెండూ ఉంటాయి. అన్నీ నేను మాట్లాడతాను. పార్టీ మారేందుకు మీరు సిద్ధంకండి' అని వైసిపికి చెందిన ఓ కార్పొరేటర్ గత పది రోజులుగా సహచర వైసిపి కార్పొరేటర్లను కూటమి



పరిచే పని ప్రారంభించాడు. మేయర్ గంగాడ సుజాతకు అత్యంత సన్నిహితుడిగా ఉండే ఈ కార్పొరేటర్ పలువురు కార్పొరేటర్లను ఐక్యపరిచే పనికి పూనుకోవడంతో విషయం కాస్తా మాజీ మంత్రి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన ఆగ్రహించాడు. సదరు కార్పొరేటర్‌కు ఫోన్ చేసి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చాడు. 'నీవు పోయే పనైతే పో.. మిగిలిన వారిపై ఎందుకు ఒత్తిడి తెస్తున్నావు' అంటూ అగ్గి మీద గుగ్గిలమయ్యాడు. దీంతో ఒక్కసారిగా ఖంతుతిన్న సదరు కార్పొరేటర్ మేయర్ వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేశాడు. తాజాగా జరిగిన ఈ పరిణామం వైసిపి కార్పొరేటర్లలో తీవ్ర చర్చకు దారితీసింది.

మేయర్‌కు దగ్గరిగా ఉండే సదరు కార్పొరేటర్ ఈ పల్లవి ఎత్తుకోవడంతో నేరుగా మేయరే ఈ చర్యకు పాల్పడుతున్నారేమోనని కొంతమంది వైసిపి కార్పొరేటర్లకు అనుమానం వచ్చింది. విషయాన్ని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన బాలినేని ఆగ్రహానికి గురైనట్లు సమాచారం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఆ కార్పొరేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి తన మీద ఆగ్రహించిన విషయాన్ని నేరుగా ఆయనే మేయర్ వద్దకు వచ్చి రెండు రోజుల కిందట వాపోయారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. తాను ఆ పని చేయలేదని, ఎవరో తనమీద కావాలని వాసన్న (బాలినేని శ్రీనివాసరెడ్డి)కి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

టిడిపి నేతలకు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్న ఈ కార్పొరేటర్ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా, మేయర్ ద్వారా తన వార్డులో అనేక పనులు చేయించుకున్నారు. డివిజన్‌లో పలు పనులకు శ్రీకారం చుట్టారు. అవసరం లేని పనులకు కూడా ప్రాధాన్యత ఇచ్చారని సహచర కార్పొరేటర్లే చెబుతున్నారు. ఇప్పుడు వైసిపి కుదేలు కావడంతో ఆయన టిడిపిలోకి పోవాలని చూస్తున్నారని, ఆయన పోవడమే కాకుండా మరికొంతమందిని టిడిపిలోకి రావాలని ఒత్తిడి చేస్తున్నారని కార్పొరేషన్ వర్గాలలో చర్చ జరుగుతోంది. పొద్దునలేస్తే బాలినేని శ్రీనివాసరెడ్డి భజన చేసే ఈ కార్పొరేటర్ భక్తుడు ఉన్నట్లుండి తెలుదేశం వైపు ఎందుకు మొగ్గారని వైసిపి కార్పొరేటర్లు గుసగుసలాడుకుంటున్నారు.

పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేస్తారా.?

అధికారులపై ఎమ్మెల్యే ఉగ్ర ఆగ్రహం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

పనులు చేయకుండానే బిల్లులకు సంబంధించిన నిధులు ఎలా డ్రా చేస్తారని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా డ్రా చేసిన నిధులను త్వరలోనే కక్కిస్తామని, అక్రమాలకు పాల్పడటానికి సహకరించిన అధికారులపై వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత ప్రభుత్వ హయాంలో పనులు చేయకుండానే కోట్ల రూపాయల నిధులు డ్రా చేశారని దీనికి సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే ఇంతవరకూ ఎందుకు సమాధానం ఇవ్వలేదని ఎంపిడిఒ రామచంద్రరావుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సి.నాగులవరం నుంచి మన్నేరు వరకూ రోడ్డు వేయకుండానే నిధులు డ్రా చేశారని, చిన్నప్పునాయన పల్లి గ్రామంలో ఒకేచోట ఐదు రోడ్లు వేసినట్టుగా రికార్డులు చూపించి డబ్బులు డ్రా చేశారని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

చెర్లోపల్లి ఎంపీటీసీ బొమ్మన బోయిన వెంగయ్య సభ దష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ తగిన ఆధారాలతో విజిలెన్స్‌కు సమర్పించాలని సూచించారు. రేగులుచిలకలో టాయిలెట్స్ నిర్మించినట్లుగా చూపించి నిధులు డ్రా చేశారని సర్పంచి బత్తుల కష్ణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి -1 మన్నేపల్లి వెంకట సుబ్బమ్మ, సర్పంచి శ్రీరాం పద్మావతి, ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ కోటిరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్, విద్యుత్, ఆర్అండ్ బి ఎఇలు రమేష్ మోహన్‌రెడ్డి, ఫిరోజ్, ఎంఇఒ ప్రసాద్‌రావు, సిడిపిఒ సరోజినమ్మ, ఎపిఒ శ్రీనివాస్‌నాయక్, ఎఒ రాధ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించండి

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ సరఫరా, వినియోగదారులకు సేవలు అందించడంలో నాణ్యత ముఖ్యమని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా దష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్లు, వాటి సామర్థ్యం, ప్రస్తుతం విద్యుత్ లభ్యత- డిమాండ్, ఫీడర్ లైన్స్, వంటి అంశాలపై ఆమె ఆరా తీశారు. గహ వినియోగం, పరిశ్రమలు, వ్యవసాయం, ఆక్వా సాగుకు విద్యుత్ సరఫరా చేస్తున్న తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వారికి వివరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ సత్యనారాయణ, ఈఈలు టి. హైమావతి, పి.శ్రీనివాసులు, డిఈఈ కష్ణకాంత్, ట్రాన్స్‌కో ఎస్ఈ కె.శ్రీనివాస్, డిఈఈ డి.శ్రీనివాస్, నెడ్ క్యాప్ పీడీ వి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'టీకా' కోసం తిప్పలు.!

- కొత్త రిఫ్రిజిరేటర్ వచ్చినా నిరుపయోగమే..
- చిన్నారులకు టీకాల కోసం తిరుగుతున్న తల్లులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

టీకాలు అందుబాటులో ఉన్నా.. వాటిని భద్రపరిచే రిఫ్రిజిరేటర్ సమస్య ఏర్పడింది. దీంతో డాక్టర్ వైయస్సార్ పట్టణ ప్రాథమిక కేంద్రంలో పిల్లలకు టీకాలు వేయించే అవకాశం లేక తల్లులు ఇబ్బందులు పడుతున్నారు. మార్కాపురం పట్టణంలో నడిబొడ్డున రూ.80 లక్షల వ్యయంతో డాక్టర్ వైయస్సార్ పట్టణ ప్రాథమిక కేంద్రాన్ని అప్పటి రాష్ట్ర వైద్య, ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి విడుదల రజిని 2022 అక్టోబర్ 9న ప్రారంభించారు. ఇంక ఇప్పటి నుండి పుర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని పట్టణ ప్రజలు అనుకున్నారు. ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు వైద్యుల కొరత, మందుల కొరత లేనప్పటికీ చిన్నారులకు వేసే టీకాలు భద్రపరిచే రిఫ్రిజిరేటర్ ఏడు సంవత్సరాల క్రితం నాటి పాత రిఫ్రిజిరేటర్‌ను వైద్యాధికారులు ఈ ఆరోగ్య కేంద్రంకు కేటాయించడంతో అది తరచూ మొరాయిస్తూ వస్తుంది. ఫలితంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత రిఫ్రిజిరేటర్ స్థానంలో ప్రభుత్వం నుండి కొత్త రిఫ్రిజిరేటర్ వచ్చినప్పటికీ దానిని



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వాడుకలోకి తేవడంలో వైద్యాధికారులు విఫలమయ్యారు. ప్రతి బుధవారం, ప్రతి శనివారం వ్యాక్సినేషన్లు వేయించుకోవాల్సిన చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ఈ వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని తమ వెంట తెచ్చుకున్న టీకాలకు సంబంధించిన పుస్తకాలను చూపుతుంటే అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది తమ వైద్యశాలలో ఉన్న రిఫ్రిజిరేటర్ పనిచేయడం లేదంటున్నారు. పట్టణంలోని కొండారెడ్డి కాలనీలో ఉన్న ఆరోగ్య కేంద్రానికో, జవహర్ నగర్ కాలనీలో ఉన్న మరో పట్టణ ఆరోగ్య కేంద్రానికో వెళ్లాలని చెబుతున్నారు. అప్పుడే కన్ను తెరిచిన పసిపిల్లను చేతులపై పెట్టుకుని ఎక్కడికో వెళ్లమంటుండటంతో తల్లులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారుల కోసం 12 వాక్సినేషన్లు అత్యంత కీలకం. చికెన్‌పాక్స్, డిప్తీరియా, టెటనస్, పెర్టూసిస్ వ్యాక్సీన్, హెపటైటిస్ ఎ, హెపటైటిస్ బి వ్యాక్సీన్, ఇన్‌ఫ్లూయెంజా టీకా, హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సీన్, జపనీస్ ఎన్సెఫలిటిస్ (బ్రెయిన్ ఫీవర్) టీకా, మీజిల్స్, మంప్స్ వ్యాక్సీన్, మెనింగోకోకల్ వ్యాక్సీన్, న్యూమోకోకల్ టీకాలను కాల పట్టిక ప్రకారం ఇప్పించాల్సి ఉంటుంది. ఈ పట్టణ ఆరోగ్య కేంద్రంలో టీకాలు వెయ్యకపోతుండటంతో పట్టణ పరిధిలో ఉన్న మిగతా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజువారీ రోగుల సంఖ్య టీకాలు వేయించుకునేందుకు వస్తున్న వారి సంఖ్య అధికంగా పెరుగుతోంది. పనిభారం పెరుగుతున్న కారణంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారిలో అసహనం పెరుగుతున్న కారణంగా చిన్నారుల తల్లిదండ్రులకు అసౌకర్యం కలుగుతుంది. వ్యాక్సినేషన్ల వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరిగి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడకుండా ఉంటారు. సమయానికి వ్యాక్సీన్లు ఇప్పించకపోతే చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి.. కొత్త రిఫ్రిజిరేటర్‌ను వాడుకలోకి తెచ్చేలా.. టీకాలు ఇక్కడే వేసేలా చర్యలు తీసుకోవాలని తల్లులు కోరుతున్నారు.

వికలాంగ బాలికకు వీల్‌చైర్ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



వీల్‌చైర్‌ను నడుపుతున్న జేసీ

సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ శుక్రవారం వికలాంగ బాలిక నాగమణికి వీల్ ఛైర్ అందజేశారు. బేస్తవారిపేట మండలం సలకలవీడు మజరా కొత్తపల్లి గ్రామానికి చెందిన చింతా నాగమణి అమ్మమ్మ చింత సారమ్మతో పాటు పలువురు నాగమణికి వీల్ చైర్ లేకపోవటంతో ఎదురవుతున్న ఇబ్బందులను జెసి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చనను లబ్ధిదారునికి వీల్ చైర్ సమకూర్చాల్సిందిగా ఆదేశించారు. దీంతో సంబంధిత సిబ్బంది శుక్రవారం వీల్‌ఛైర్‌ను తీసుకురాగా జెసి వికలాంగ బాలిక నాగమణికి అందజేశారు. జేసీ స్వయంగా వీల్ ఛైర్‌ను కొద్ది దూరం నడిపి బాలికను ఉత్సాహపరిచారు. వీల్‌ఛైర్ అందజేసిన జెసి లబ్ధిదారులు కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రారంభ దశలో నోటి క్యాన్సర్‌ను గుర్తించాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఏడుకొండలరావు

నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించాలని జిజిహెచ్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలరావు తెలిపారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటివరకు శిక్షణ పొందిన 960 వైద్యధికారులు, స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పిలకు నోటి క్యాన్సర్‌పై శిక్షణ కార్యక్రమం జిజిహెచ్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ఎన్‌సిడి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ భగీరథి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర, డాక్టర్ నాభి, జిల్లా క్యాన్సర్ రిసోర్స్‌పర్సన్స్ డాక్టర్ రమ్య, డెంటల్ సర్జన్, డాక్టర్ హేమ సుధా, డాక్టర్ శ్వేత, వైద్యులు, స్టాఫ్ నర్సులు, పాల్గొన్నారు.